www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME



విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణాలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183



తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 169 | మంగళవారం | 15, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥


## వేలానికి గోల్కొండ బ్లూ వజ్రం



హైదరాబాద్, ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య): అలనాటి విలువైన అరుదైన గోల్కొండ నీలం వజ్రం ఇక వేలానికి రానుంది. గతంలో ఈ వజ్రానికి ఇండోర్, బరోడా మహారాజులు యజమానులుగా ఉండేవారు. వచ్చే నెల 14వ తేదీన బ్రహ్మాండరీతిలో జరిగే క్రిస్టి వజ్రాల వేలం పాటలో ,ఈ వజ్రం దాదాపుగా రూ 300 కోట్ల వరకూ పలుకుతుందని భావిస్తున్నారు. జెనీవాలో జరిగే

మిగతా 2లో..

## గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్‌కు రక్షణ



- ముసాయిదా బిల్లు రూపకల్పనకు సిఎం ఆదేశం

హైదరాబాద్,ఏప్రిల్14(వార్త వేదిక సూర్య): గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్ వర్కర్స్'కు మేడే సందర్భంగా ప్రభుత్వం శుభవార్త అందించబోతోంది. వారి రక్షణకు చర్యలకు ఉపక్రమించింది.

మిగతా 2లో..

## ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ



- మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్14(వార్త వేదిక సూర్య): అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు– మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ

మిగతా 2లో..

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

- వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు
- ఎన్నో ఏళ్ళ పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సీఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్14(వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్–ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్–ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్– ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయ పడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో..

## సన్నబియ్యంతో ఊరంతా పండగ

- వచ్చిన బియ్యంతో వండి వార్చిన ఇల్లాలు
- అందరికీ కడుపారా భోజనం పెట్టిన లక్ష్మీ
- సిద్దిపేట జిల్లా ఘటనపై సీఎం రేవంత్ ఆనందం
- ఇల్లాలు లక్ష్మిని అభినందిస్తూ ట్వీట్

హైదరాబాద్,ఏప్రిల్14(వార్త వేదిక సూర్య): ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో సంతోషంలో ఓ ఇల్లాలు తన చుట్టుపక్కల వారికి బంతి భోజనం పెట్టి ఆనందాన్ని ప్రకటించింది. ఇది కాస్తా సిఎం రేవంత్ దృష్టిలో పడడంతో ఆయన ఆ ఇల్లాలును అభినందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీ అమల్లోకి



వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రతీ రేషన్‌కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున్న సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల భద్రాచలంలో సిఎం ఒ పేద ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం రుచి చూశారు. తాజాగా సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా తన చుట్టుపక్కల వారికి బంతిభోజనం

మిగతా 2లో..

## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి



- పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్14(వార్త వేదిక సూర్య): భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.



## భూ భారతిపై క్షేత్ర స్థాయిలో అవగాహన

- ప్రతి మండల సదస్సుకు కలెక్టర్లు హాజరు కావాలి
- ఇందిరమ్మ ఇళ్ల జాబితాకు ఇన్‌ఛార్జి మంత్రుల ఆమోదం ఉండాలి...
- వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలి
- జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశానిర్దేశం....



హైదరాబాద్,ఏప్రిల్14(వార్త వేదిక సూర్య): రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో

మిగతా 2లో..

## పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

- ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
- అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం
- దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్



హైదరాబాద్,ఏప్రిల్14(వార్త వేదిక సూర్య): కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా

మిగతా 2లో..

## అడవులపై బుల్డోజర్లు

- తెలంగాణ సర్కారు ప్రకృతి విధ్వంసం
- వన్యప్రాణులకు ప్రాణహాని
- మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ



హర్యానా,ఏపిల్ర్ 14 (వార్త వేదిక సూర్య): అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోది ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు

మిగతా 2లో..



## కంచెగచ్చిబౌలి భూముల వివాదం

- సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు

న్యూఢిల్లీ,ఏప్రిల్14(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలు చేశారు. ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది.

మిగతా 2లో..

## ధరణి స్థానంలో భూభారతి

- ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు
- జూన్ 2 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి
- సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం
- కొత్త పోర్టల్ ప్రారంభించిన సిఎం రేవంత్
- ధరణి ఓ పీడకల లాంటిదని సిఎం విమర్శలు



హైదరాబాద్,ఏప్రిల్14(వార్త వేదిక సూర్య): ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాతుతూ.. ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలుగా కనిపించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫళంగా తొలగించి.. ధరణి పోర్టల్ తీసుకొచ్చారని.. ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి అన్ని వివరాలను పొందుపరిచిందనిఅన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్లు భూముల కోసమే పోరాటం జరిగిందని.. నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు.

## గచ్చీబౌలి భూములపై ప్రధాని అసత్యాలు

- వివరాలు తెలుసుకోకుండా విమర్శలు
- మండిపడ్డ ఎంపి చామల కిరణ్



హైదరాబాద్,ఏప్రిల్14(వార్త వేదిక సూర్య): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని మోదీ వాస్తవాలకు దూరంగా మాట్లాడారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఇక్కడి బిజెపి నేతలు ఇచ్చిన తపపుడు సమాచారంతో మాట్లాడడం సరికాదన్నారు. నిజాలు తెలుసుకుని ఉంటే ఇలా మాట్లాడేవారు కాదన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంలో అందరూ అవాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. ఫేక్ వీడియోలు సృష్టించిన వారిపై ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ వేయగానే.. అందరూ వాటిని డిలీట్ చేశారని తెలిపారు. హరియాణా ప్రజలను

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# భూ భారతిపై క్షేత్ర స్థాయిలో అవగాహన

(మొదటి పేజీ తరువాయి)

అధ్యయనంతో తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సూచించారు. ఇందుకు ప్రతి మండలంలో సదస్సు నిర్వహించాలని, ప్రతి కలెక్టర్ మండల స్థాయి సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలన్నారు.

హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో (ఎంసీహెచ్ఆర్‌డీ) సోమవారం నిర్వహించిన సమావేశంలో భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, వేసవి తాగు నీటి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లను తాము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ఈ రెండింటిని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడంలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

భూ భారతి చట్టాన్ని కలెక్టర్లు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం అన్నారు. గతంలో రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోకుండా రైతులను న్యాయస్థానాలకు పంపారని.. భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని... అప్పీల్ వ్యవస్థ ఉన్న విషయాన్ని రైతులు, ప్రజలకు వెల్లడించాలని సీఎం తెలిపారు.

భూ భారతి పైలెట్ ప్రాజెక్టు సదస్సులను నారాయణపేట జిల్లా మద్దూర్, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో నిర్వహిస్తారని, ఆయా మండల కేంద్రాల్లో సదస్సులకు కలెక్టర్లు కచ్చితంగా హాజరుకావాలని, ఆయా మండలాల్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బందితో సదస్సులు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆయా సదస్సులకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర మంత్రులు హాజరువుతారని సీఎం తెలిపారు.

### ప్రతి నియోజకవర్గానికో ప్రత్యేకాధికారి నియామకం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామ స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఆమోదం పొందిన జాబితాను మండల స్థాయి కమిటీలు పరిశీలించాలని సీఎం సూచించారు. ఆ కమిటీల పరిశీలన అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి పంపాలని.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదించాకే ఇళ్ల జాబితా ఖరారవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.. ఈ వ్యవహారం సక్రమ పర్యవేక్షణకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు.

ఈ ప్రత్యేకాధికారి ఇందిరమ్మ కమిటీలు, మండల కమిటీలు, కలెక్టర్లు, ఇన్‌ఛార్జి మంత్రి మధ్య సమన్వయకర్తగా ఉంటారని సీఎం తెలిపారు. గతంలో ఉమ్మడి జిల్లాకు నియమించిన సీనియర్ అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని, ఆయా జిల్లాల కలెక్టర్లతో పర్యవేక్షణ చేయాలని సీఎం సూచించారు. ఇళ్ల మంజూరులో ఏ దశలోనూ ఎవరూ ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గొద్దని, ఎక్కడైనా అనర్హులకు ఇళ్లు కేటాయిస్తే మండల స్థాయి కమిటీ, ప్రత్యేకాధికారిపై చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయించినందున జనాభా ప్రాతిపదికన, ఆయా గ్రామాలకు ఇళ్ల కేటాయింపు ఉండాలని, ఈ విషయంలో హేతుబద్ధత పాటించాలని సీఎం సూచించారు. నిర్దేశిత సమయం ఆధారంగా ఇళ్ల నిర్మాణాలు సాగించాలని, ఇందుకు కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సీఎం ఆదేశించారు.

### ఎక్కడా తాగు నీటి సమస్య రావద్దు

వేసవి కాలంలో ఎక్కడా తాగు నీటి సమస్య తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు. తాగు నీటి సరఫరా విషయంలో నీటి పారుదల శాఖ, తాగు నీటి సరఫరా శాఖ, విద్యుత్ శాఖ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

కలెక్టర్లు సైతం డ్యాష్ బోర్డు ద్వారా ప్రతి గ్రామంలో తాగు నీటి వనరులు, సరఫరాపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే ఎలా పరిష్కరించాలనే దానిపై ప్రత్యామ్నాయ ప్రణాళిక ఉండాలని సీఎం అన్నారు. పలు గ్రామాలకు తాగు నీటి సరఫరా పైపులైను వ్యవస్థ లేదని, పలు ఇళ్లకు నల్లాలు లేవని.. ఆయా ప్రాంతాల్లోనూ తాగు నీటి సమస్య రాకుండా చూడాలని సీఎం అన్నారు.

కోయ గూడేలు, చెంచు పెంటలు, ఇతర గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. తాగు నీటి సరఫరా పైపులైన్లు, మోటార్ల మరమ్మతులు, బోర్ల రిపేర్లకు సంబంధించి కలెక్టర్లకు ఇప్పటికే నిధులు కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని సీఎం తెలిపారు.

హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్లు, పట్టణ ప్రాంతాల్లో తాగు నీటి సరఫరా మోటార్లు కాలిపోయినప్పుడు, లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు కలెక్టర్లు వెంటనే సీఎస్‌కు సమాచారం అందజేయాలని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, షబ్బీర్ అలీ, ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేద్కర్

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు.
అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టుగా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు.

అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ- పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు- వస్తయా, ఇయ్యకపోతే సీట్లు- వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబందు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్ర్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు- పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ.12 లక్షలు కాదుకదా రూ.12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు- పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

# అడవులపై బుల్డోజర్లు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండి పడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహిం చారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం నిమగ్నమై ఉంది. ప్రకృతి విధ్వంసం, వన్యప్రాణులకు హాని కలిగించడం కాంగ్రెస్ పాలనలో సాధారణ విషయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అటవీ సంపదను నాశనం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని దుయ్యబట్టారు. హర్యానాలో నిర్వహించిన సభలో మోదీ హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై స్పందించారు. హర్యానాలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ యూనిట్‌కు మోదీ శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు మోసపోతున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు.

# కంచెగచ్చిబౌలి భూముల వివాదం

(మొదటి పేజీ తరువాయి)

కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ-, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు- మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులతో పాటు- ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు- నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది. 2003లో ఈ భూములను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు విక్రయించిందని తెలిపింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసిందని స్పష్టం చేసింది.
అంతేకాకుండా.. ఈ భూములు ప్రభుత్వానికి కేటాయించడంతో.. అందుకు ప్రతిగా ప్రభుత్వం మరో చోట వందలాది ఎకరాలను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిందని ఆ లేఖలో ప్రభుత్వం సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

## వేలానికి గోల్కొండ బ్లూ వజ్రం

(మొదటి పేజీ తరువాయి)

ఈ వేలంలో ప్రముఖ వజ్రాల వ్యాపారులు పాల్గొంటారు. ఓ నాజూకైన ఉంగరంలో పొదిగి ఉండే ఈ వజ్రం ధర మొత్తం మీద రూ 430 కోట్ల వరకూ పలుకుతుందని విశ్లేషిస్తున్నారు. 23.24 క్యారెట్ల బరువుతో ఉండే ఈ వజ్ర ఖచిత ఉంగరాన్ని ప్రఖ్యాత జువెలర్ సంస్థ జార్ తయారు చేసింది. ఉనికి తగ్గట్టుగానే రాజరికపు కళ, అసాధారణ వైవిధ్యపు రంగు , అనితర సాధ్యపు పరిమాణంతో ఈ వజ్రం ఉంటుంది. ప్రపంచంలోనే ఇది అత్యంత అరుదైన వజ్రరాజం అని క్రిస్టీ ఇంటర్నేషనల్ సంస్థ అధినేత రాహుల్ కడాకియా తెలిపారు. వేలానికి అందరిని ఆహ్వానించారు.

## గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్ వర్కర్స్‌కు రక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలని కార్మిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా బిల్లు రూపొందించాలన్నారు. గిగ్ వర్కర్ల భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వారికి బీమా, ఇతర హక్కులు కల్పించేలా బిల్లు ఉండాలన్నారు. బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టాలని.. ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని సీఎం ఆదేశించారు. సూచనలను తీసుకొని, వాటిని పరిశీలించి తుది ముసాయిదాను రూపొందించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్‌వర్కర్ల చట్టంలో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. కంపెనీలు, అగ్రిగేటర్లను సమన్వయం చేసేలా కొత్త చట్టం ఉండాలని చెప్పారు. ఈ నెల 25 నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలన్నారు. మే డే రోజున చట్టం అమల్లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మిక శాఖ ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

## ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన మంత్రివర్గం.. తొలికాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తొలి నుంచి ప్రయత్నం వేగవంతం చేశామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. ఇవాళ్టి నుంచి భారీ స్థాయిలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. వర్గీకరణ గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేదు.. తమ ప్రభుత్వం వచ్చాకే వర్గీకరణ పూర్తైందని అన్నారు. సోషల్ జస్టిస్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదనే దానికి నిదర్శనం ఇది అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో కమిటీ-వేసి ముందుకు వెళ్లినట్లు మంత్రి దామోదర తెలిపారు. ఏకసభ్య కమిషన్ నియమించి నిష్పక్షపాత రిపోర్టు ఇచ్చినట్లు చెప్పారు. 90 రోజుల్లో షమీమ్ అక్తర్ కమిటీ-రిపోర్టు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణ అంశంలో కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి దామోదర తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాలు కల్పన కోసం ప్రభుత్వం మరుకూ పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూల్ ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ. 12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యంతో ఊరంతా పండగ

(మొదటి పేజీ తరువాయి)

పెట్టింది. సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళకు రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చింది. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం



చేసింది. అంతటితో ఆగకుండా తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందరిని పిలిచి సహపంక్తి భోజనం పెట్టింది. దీంతో ఆ ఊరి ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కడుపారా తిన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో లక్ష్మిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ తెలియజేశారు. 'సిద్దిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన కూతురి లక్ష్మీకి నా ప్రత్యేక అభినందనలు. తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఆమె ఊరందరికి సహపంక్తి భోజనం పెట్టి, ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందాన్ని నింపిందో చెప్పే ప్రయత్నం చేసింది. సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా లక్ష్మి చేసిన పనికి నెటిజన్లు కూడా ఆమెను అభినందిస్తున్నారు.

## గచ్చిబౌలి భూములపై ప్రధాని అసత్యాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ తప్పుదోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని దూషించాలని మోదీ ఈ విధంగా మాట్లాడుతున్నారు. తెలిసీ తెలియని సమాచారంతో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలు మీ కార్యాలయం ద్వారా తెలుసుకొని మాట్లాడండి.

సన్న బియ్యం, భూభారతి లాంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. బీసీ ప్రధాని అంటారు కదా.. మరి బీసీ కులగణన మీద మోదీ ఎందుకు మాట్లాడటం లేదని ఎంపి చామల ప్రశ్నించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నత మూర్తి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. సోమవారం స్థానిక వార్డ్ కార్యాలయంలో అదేవిధంగా సీతాఫాల్మండి లో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై ఆయనా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, సీతాఫాల్మండి డివిజన్ ప్రెసిడెంట్ శేఖర్, బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్, కుమార్, రబ్బానీ, సచిన్, శైలెందర్, జగదీష్,, నర్సింగ్, రఘు, నాని, మల్లేఃష్, గీత, రేణుక, మంజుల,నంధిత, సుకుమార,శానిటేషన్ వర్కర్స్ శంకర్ సూపెర్వైసర్ , ఏంటోమోలాజి స్టాఫ్ సూపర్వైసోర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుతాం: కార్తీక్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 14 (వార్త నివేదిక సూర్య):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే



భారత రాజ్యాంగం రూపుదిద్దుకుంది. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన? నాయకుడు ఆయన. అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సామాజిక సమానత్వం, విద్యా ప్రాధాన్యత, ప్రజల అభ్యున్నతికి పని చేయడమే మా ధ్యేయం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైలారదేవపల్లి డివిజన్ ప్రెసిడెంట్ ఎస్. వెంకటేష్ కుర్మా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, మైలారదేవపల్లి యూత్ ప్రెసిడెంట్ అక్కేమ్ రఘు యాదవ్, రాజేష్ యాదవ్, మైసి రెడ్డి, భాస్కర్ నేత, ఈశ్వర్ నేత, అరుణ్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, మంచర్ల చిరంజీవి, ధనుంజయ్ నేత, ఉప్పల్ శ్రీను, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## 135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళిలు అర్పించిన పల్లెర్ల గ్రామ ప్రజలు

**పండ్లు పంపిణీ చేసిన బహుజన నాయకులు**

**ఆత్మకూరు(ఎం),ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో డా బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు అనంతరం పండ్లు పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ అంటరానితనం సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు కొనియాడారు భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి వారందించిన కృషిని స్మరించుకున్నారు భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పల్లెర్ల ప్రజలు పేర్కొన్నారు అనంతరం గ్రామ ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా గౌడ్ సెక్రటరీ ఇంజ నరేష్ గుర్రం మల్లేష్ కారోబార్ నోముల స్వామి గుర్రం సురేష్, అంబోజు రాములు,పొడుగు వెంకటేష్, ఏలూరి వెంకటేష్ మేడి యాదయ్య మల్లయ్య మేడి శ్రీనివాస్,లోడి స్వామి నోముల మదర్,మేడి చంద్రయ్య,వంగపల్లి స్వామి, వెంకటయ్య అర్జున్,కొమ్ము రాజు,వస్తుపుల నరేష్,నర్సింగరావు,వస్తుపుల మల్లేష్,మేడి స్వామి షేక్ అజిజ్ మేడి స్వామి మౌర్య,వస్తుపుల సాయికిరణ్,మేడి చరణ్ కొమ్ము అజయ్ ఏడ్ల హరికృష్ణ, అనిల్ భాను ప్రసాద్, చందు,తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** పట్టణకేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మున్సిపల్, ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్‌బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి జిల్లా నాయకులు తడక వెంకటేష్ , తడక రమేష్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ , భారత లవకుమార్, నాయకులు కోట మల్లారెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి , గునిగంటి వెంకటేష్ నల్ల నాగేష్ , పెద్దల చక్రపాణి, నల్ల లక్ష్మణ్ , కరగల కుమార్ మేకల చొక్కా రెడ్డి, సహేష్ కుమార్ కుక్క కుమార్,ఎడ్ల లింగస్వామి, ఊశయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ రూపకర్తగా ఆయన పాత్ర, బహుజన హక్కుల కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలవాలి

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 14 (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పల్లెచెరువు అర్జున్ బస్తీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో డా. అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మైలర్ దేవ్ పల్లి నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డా.బి.ఆర్. అంబేద్కర్ సాధించిన సామాజిక న్యాయం, రాజ్యాంగ రూపకర్తగా ఆయన పాత్ర, బహుజన హక్కుల కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలవాలన్నారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, నాయకులు, మరియు పలువురు స్థానికులు పాల్గొన్నారు. పిల్లలతో పాటుగా స్థానిక కళాకారులు అంబేద్కర్ జీవితం ఆధారంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వడం హైలైట్‌గా నిలిచింది. పాల్గొన్న వారికి అల్పాహారం మరియు త్రాగునీటి సదుపాయాలు కల్పించబడ్డాయి.

ఈ వేడుక విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, టి. ప్రేమ్ గౌడ్, ఏ. అర్జున్, గట్టయ్య, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, మధుకర్, ఓం ప్రకాష్, లక్ష్మారెడ్డి, జగదీష్, నాని, శేఖర్, రామకృష్ణారెడ్డి, ఖలీల్, ఏసు, రాము, గోపి, కృష్ణ, విజయ్, ఓబుల్ రెడ్డి, బాల, ప్రశాంత్, నారాయణ, లావణ్య, రాధారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

## అంబేద్కర్ ఆశయాల కోసం యువత ముందుకు రావాలి: తోకల శ్రీనివాస్ రెడ్డి



**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 14 (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లి కటేదన్ బీజేపీ పార్టీ కార్యాలయం మరియు RGK లక్ష్మిగూడలో భారత రాజ్యాంగ శిల్పి, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, డివిజన్ కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి గారు, పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ గారు అనుసరణీయ నాయకులు. ఆయన సాధించిన సామాజిక న్యాయం, సమానత్వం మరియు విద్యా హక్కులు ప్రతి భారతీయుడికి దారి చూపాయి. కుల, మత, పార్టీ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను అమలు చేసేలా కృషి చేయాలి," అని పేర్కొన్నారు. ఈ వేడుకలో అంబేద్కర్ జీవిత విశేషాలు, ఆయన న్యాయ, సామాజిక ఉద్యమాలపై స్పష్టతనిచ్చే ప్రసంగాలు చోటుచేసుకున్నాయి. యువతలో ఉత్తేజం నింపిన ఈ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్, జోగి రవి, సంతోష్ గౌడ్, తలారి చిన్న, ప్రభుదాస్, మజారుద్దీన్, రమణ గుప్తా, మురళీధర్ రెడ్డి, వల్లూరు సచిన్, పూజా నందిని, ఎన్ను శంకర్ రెడ్డి, గోపాల్ నాయక్, పాండు యాదవ్, రఘునాథ్, రామారావు, ఆదిముల శేఖర్, శ్రవణ్ కుమార్, జి. శంకర్, డి. అనిల్ రెడ్డి తదితరుల పాల్గొన్నారు.

## నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మే 1 నుంచి 31 వరకు ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరం




**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 14 (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరం ప్రారంభమైంది. నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మే 1 నుంచి 31వ తేదీ వరకు భావన ఋషి కాలనీలోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో ఈ శిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిర కరపత్రాన్ని తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ, కార్యదర్శి కాశిగారి యాదగిరి సంయుక్తంగా విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ మాట్లాడుతూ, "ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ అవగాహన అత్యంత అవసరం. ఈ శిబిరం ద్వారా యువతలో నైపుణ్యాన్ని పెంచడం, ఉపాధి అవకాశాలను మెరుగు పడతా య్యానారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయి," అని తెలిపారు. కాశిగారి యాదగిరి మాట్లాడుతూ, "ఈ శిక్షణ శిబిరం గ్రామీణ యువతకు టెక్నాలజీ పరిజ్ఞానం అందించాలనే లక్ష్యంతో నిర్వహించబడుతోంది. ప్రాథమిక కంప్యూటర్ కోర్సులతోపాటు, డాస్, విండోస్, ఎంఎస్ ఆఫీస్, ఎంఎస్ కో-పైలట్ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వబడుతుంది. ఇది ఉద్యోగ అవకాశాలకు బలమైన అడ్డంగా నిలుస్తుంది," అని వివరించారు. శిబిరంలో టైప్‌రైటింగ్, డాస్, విండోస్, నోట్‌ప్యాడ్, వర్డ్‌ప్యాడ్, ఎంఎస్ పెయింట్, ఎంఎస్ ఆఫీస్, ఎంఎస్ కో-పైలట్, బ్రౌసింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన సూచనలు, బేసిక్ 'సి' కోర్సులు నేర్పబడతాయి. తరగతులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా జరుగుతాయి. క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, "విద్యా సేవలో యువతను ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ శిక్షణ శిబిరం ఒక ముఖ్యమైన అడుగు. ఖరీదైన కంప్యూటర్ కోర్సులను ఉచితంగా అందించడం మా కృషికి నిదర్శనం," అన్నారు. సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఈ శిబిరం ద్వారా గ్రామీణ యువత టెక్నాలజీకి దగ్గరవుతుంది. నైపుణ్యం పెరిగితే ఉద్యోగ అవకాశాలు తలుపుతట్టడం ఖాయం," అన్నారు. మానవ సేవే మాధవ సేవ ప్రతినిధి హేమలత మాట్లాడుతూ, "సేవా దృక్పథంతో చేస్తున్న ఈ శిక్షణ శిబిరం యువత భవిష్యత్తుకు బలమైన బాటవేస్తుంది.

చదువుతో పాటు నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశంగా ఇది మారాలి," అని అన్నారు. ఈ శిబిరానికి ఏప్రిల్ 20వ తేదీ నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానున్నాయి. ఆసక్తి ఉన్నవారు 9666222759, 8520908740, 7075364515 నెంబర్లను ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సంప్రదించ వచ్చు. ఈ ప్రారంభ కార్యక్రమంలో సామల యాదయ్య, బండారి యాదగిరి, ఇప్పాలపల్లి చిరంజీవి, గంజి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా బాధితులకు భరోసాగా 150 యునిట్లు రక్తదానం

**150 మంది యువత రక్తదాన శిబిరం విజయవంతం**

**యువత శ్రద్ధతో ముందుకొచ్చిన రక్తదాన శిబిరం**

**రక్తదాన శిబిరానికి విశేష స్పందన**






**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 14 (వార్త నివేదిక సూర్య):** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానంపై అపోహలు వీడి, నిర్భయంగా ముందుకు రావాలని శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ప్రతినిధులు పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్, మణికంఠ హిల్స్, టిఎన్జీఎస్ కాలనీలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో, తలసేమియా బ్లడ్ బ్యాంక్ సహకారంతో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించబడింది.

ఈ శిబిరంలో 150 మందికి పైగా యువత రక్తదానం చేశారు. సేవా కార్యక్రమాల పట్ల యువత చూపించిన ఉత్సాహం అభినందనీయమని కమిటీ సభ్యులు తెలిపారు. రక్తదానం వల్ల అనేకమంది ప్రాణాలు కాపాడవచ్చని, ఇది ఒక గొప్ప సేవా కార్యక్రమమని వారు అన్నారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ "రక్తదానం చేయడం ద్వారా ఎవరైనా నిస్వార్థంగా ఒకరిని కాపాడే శక్తిని పొందుతారు. తలసేమియా, ఇతర అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంత కీలకంగా మారుతుందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలన్న భావనను యువతలో మరింతగా పెంపొందించాలి."

ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన తలసేమియా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, అయ్యప్ప స్వామి సేవా సమితి ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1995- 1996 బ్యాచ్

**శ్రీ సరస్వతి విద్యాపీఠము - శ్రీ విద్యారణ్య ఆవాస మహా విద్యాలయం, శ్రీ శారదాధామము**

**30 ఏళ్ల తర్వాత ఒక వేదిక మీదకు**

**ఉపాధ్యాయులు గురువులను పాదాభివందనం చేసుకొని పూర్వ విద్యార్థులు**




**మొయినాబాద్, ఏప్రిల్ 14 (వార్త నివేదిక సూర్య):** మండల పరిధిలో హిమాయత్ నగర్ గ్రామ సమీపంలో గల వ్యవసాయ క్షేత్రం గార్డన్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగాయి వారంతా పూర్వ విద్యార్థులు 30 ఏళ్ల తర్వాత ఒక వేదిక మీదకు ఉపాధ్యాయులు గురువులను పాదాభివందనం చేసుకొని పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు మాట్లాడుకున్నారు వీరంతా బండ్లగూడ శ్రీ సరస్వతి విద్యా పీఠము - శ్రీ విద్యారణ్య ఆవాస మహా విద్యాలయం, శ్రీ శారదాధామము పాఠశాలలో 1995-1996 సంవత్సరం బ్యాచ్ చెందిన 10 తరగతి పూర్తి చేసి విద్యార్థుల బయటకు వెళ్లారు. 30 ఏళ్ల తర్వాత వారు ఒకే వేదిక మీద కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకున్నారు గత రెండు వారాలుగా శ్రమించి అందరినీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానం పాదాభివందనం చేశారు ఈ సందర్భంగా చిన్న నాటి జ్ఞాపకాలను జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఒకరికొకరు కలుసుకొని ఆలింగనం చేసుకొని ఎలా ఉన్నారు బాగోగులు తెలుసుకున్నారు.

ఆ రోజుల్లో అట్లా ఉండే... ఈ రోజు ఇట్లా అయ్యావా అనుకోని ఆశ్చర్యపోయే విధంగా ఒక్కసారిగా చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు కుటుంబ వివరాలు ఉద్యోగ ఉపాధి కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు వారంతా ఒక రోజంతా సరదాగా గడిపారు కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, సంగేరి కిరణ్ కుమార్, టి. రవికాంత్ రెడ్డి, ఎం.రవి కుమార్, మల్లా రెడ్డి, ప్రవీణ్ కుమార్, గోకారి సురేష్, పెద్ద మల్లేష్ , మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి , ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

**అగ్నిమాపక కేంద్రం ఎస్సై బీముడునాయక్**

**మోత్కూరు, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** ఇంటి పరిసరాలలో గాని .వివిధ షాపులు నిర్వహిస్తున్న క్రమంలో ఎలక్ట్రానిక్ వస్తువుల పట్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక కేంద్రం ఎస్సై ఆర్. భీముడు నాయక్ సూచించారు. సోమవారం నాడు అగ్నిమాపక కేంద్రం ఆవరణంలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రంలో పనిచేస్తూ విధి నిర్వహణలో ఆసువులు బాసిన అమరులకు నివాళి అర్పిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్లు ఎస్ రామచంద్రం, జి వెంకటేశ్వర్లు, సిబ్బంది సి.హెచ్. జితేందర్ కుమార్ , దాసరి అర్వపల్లి, బి అమరేందర్ రెడ్డి, బి రవీందర్, సి.హెచ్ .నవీన్ ,బి సాయిరామ్, కే నాగార్జున, జె .అంజయ్య, ఎం .మహేందర్ రెడ్డి, ఎండి సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ను వెంటనే విడుదల చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ .ఇమ్రాన్

**మోత్కూరు, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య):**

భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదైన వారి పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే విడుదల చేయాలని ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కే.ఆర్.భవన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశం మండల నాయకులు కురిమిళ్ల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ పోరాటలతో సాధించుకున్న సంక్షేమ బోర్డును నేడు అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారని..దాన్ని కార్మికుల ఐక్యంగా ఉండి పోరాటాల ధ్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మీసేవలో థంబ్




విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయడం లేదని, ఆన్లైన్లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఇమ్రాన్ విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు.
ప్రమాదంలో మరణించిన కార్మికునికి 10 లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి 5000 పెన్షన్ ఇవ్వాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల15న మోటకొండూరు మండల కేంద్రంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూరేళ్ల మత్స్య గిరి, ఏ.ఐ.టీ.యు.సీ మండల కార్యదర్శి తొంట తిరుపతి, సిపిఐ పట్టణ కార్యదర్శి పుల్కరపు మల్లేష్, నాయకులు గొలుసుల యాదగిరి, గుంటోజు నర్సింహ్మాచారి, అలుగోజు బిక్షం, బోడ పవన్ కురిమిళ్ల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మోత్కూరు: ఏప్రిల్ 13 ( వార్త వేదిక సూర్య):**

భారతరత్న దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి..ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు ఎర్రవెల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కేస గల్ల రాజు, ప్రధాన కార్యదర్శి చిర్రగూడూరు ప్రతాప్, ముక్కెర్ల రామకృష్ణ, జిట్ట మథర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

### సి.పిఎం ఆధ్వర్యంలో.....

అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, సోమరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### కొండగడపలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

అంబేద్కర్ జయంతినిపురస్కరించుకొని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమ్మ ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు తొంట నరేష్, మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి యాదయ్య, ఎర్రబెల్లి నవీన్, బద్దుల చిట్టిబాబు, వంట భాస్కర్, ఎర్రబెల్లి ముత్తయ్య, ఎర్రవెల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాల లవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెంట సురేష్, మాజీ అధ్యక్షుడు మెంట నగేష్, ఎన్ ఎస్. యు .ఐ. మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసిలు కురుమిళ్ళ ప్రమీల, ముద్దం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ..

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, అవిశెట్టి ఆవిలిమల్లు, ,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాసరెడ్డి,స్థానిక నాయకులు బయ్యని రాజు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

### బా.జ.పా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో...

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భా.జ.పా . పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో బా.జ.పా. పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి, జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, కందుకూరు ప్రకాష్, మరాఠి విజయలక్ష్మి, రమణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

### యు టి.ఎఫ్ ఆధ్వర్యంలో .....

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు దర్శనం వెంకన్న, జిల్లా నాయకులు అక్కినపల్లి వెంకటేశ్వర్లు, సత్తయ్య ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### పాలడుగు గ్రామంలో.....

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలో పాలడుగు గ్రామంలోని. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరిపల్లి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, ముక్కెర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషిచేయాలి

**వలిగొండ, ఏప్రిల్ 14 (వార్తావేదిక సూర్య):**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని స్థానిక ఎస్సై యుగందర్ అన్నారు.

సోమవారం బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో కులసంఘాలు, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని బస్ స్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించి తొర్రుర్ చౌరస్తాలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన మహానీయుడు అంబేద్కర్ అని, నేటి యువత అంబేద్కర్



స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని, కుల వివక్షతకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వంతో పాటు ఆర్థిక సమానత్వం సాధించిన నాడే సామాజిక అసమానతలు తొలగిపోయని, శాంతి యుతమైన నవీన సమాజమును కాంక్షించిన అంబెద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కుల, మత,వర్గ,లింగ బేధాలు లేకుండా పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామీ, దుబ్బ దానయ్య, సాయిని యాదగిరి, రాపోలు పవన్ కుమార్,పల్లెర్ల రాం చెంద్రమ్, పోలేపాక జానకిరాములు,శీలం స్వామీ, కావలి యాదయ్య, పోలేపాక యాదయ్య, కూర శ్రీనివాస్, ఎల్లంకి మహేష్, నానచర్ల రమేష్, సాయి కుమార్, పోలేపాక శంకర్, పోలేపాక మత్స్యగిరి, సూరారం మధు, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు (ఎం) మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు.. సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, బీసీ సెల్ మండల




అధ్యక్షులు కట్టెకోల హన్మంతు గౌడ్ , ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ ,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నాగం లక్ష్మా రెడ్డి, మండల మత్స్యశాఖ అధ్యక్షులు ఎద్దు వెంకటే శ్వర్లు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దొంతరబోయిన నవ్య భాస్కర్,మాజి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగోజు నర్సింహా చారి, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మండల నాయకులు తండ శ్రీశైలం గౌడ్, పరకాల అంజయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఉగ్గే నరేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కూరెళ్ల అనిల్, నాయకులు రంగ స్వామి, కానుకుంట్ల యాదగిరి, గట్టు శేఖర్, ఎలగందుల మహేష్, తొండల అనిల్ కుమార్, గట్టు రాజు,తదితరులు పాల్గొన్నారు.

# నీర్నెములలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**రామన్నపేట: ఏప్రిల్ 14 ( వార్తా వేదిక సూర్య):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాలలో భాగంగా రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో సోమవారం నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారని అక్షరమే ఆయన ఆయుధం ఆత్మ విశ్వాసమే ఆయన ఇంధనం దేశాభ్యుదయమే ఆయన జీవిత ధ్యేయంగా జీవించిన త్యాగశీలి ప్రజల్లో సమతను, మమతను కాంక్షించి బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన దేశప్రజల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత, భారత దేశ భాగ్య విధాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారని కొనియాడారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, ఎంప్లాయిస్ యూనియన్ గ్రామ గౌరవ సలహా దారులు నాగటి సోములు, నాగటి అంజయ్య, నాగటి యాదయ్య, బల్లెం సత్తయ్య, పెరుమండ్ల నవీన్, నాగటి లక్ష్మణ్, రవి,సంజీవ, మహేష్, కట్ట కుమార్, ఏభూషి రవి, నాగటి పరమేశ్, మధు,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన అంబేద్కర్

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్

**రామన్నపేట, ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):** బడుగు బలహీన మరియు అనగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన యోధుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ అన్నారు. సోమవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలో సిపిఐ మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు, బానిస




సంకెళ్లను తెంచి కులమతాలు తేడా లేకుండా చీకటి జీవితంలో వెలుగు నింపిన మహా యోధుడు భీమ్ రావ్ అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు జరుగుతున్నాయని దాన్ని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు ఐక్యంగా ఉండి వాటిని తిప్పి కొట్టాలని వారు తెలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే నరసింహ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఊట్కూరి భగవంత, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కందుకూరి దుర్యోధన్, ప్రధాన కార్యదర్శి నంగునూరి యాదయ్య, పెండెం నర్సింహ, పర్శ సుదర్శన్, ఉట్కూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):**

బడుగు , బలహీన వర్గాల ఆశాజ్యోతి , భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నర్సింహ్మ" లు పిలుపునిచ్చారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి బీసీ



రిజర్వేషన్ సాధన సమితి, ఈసీ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ అంబేద్కర్ తన చిన్నతనం నుంచే సామాజిక సేవలు నిర్వహిస్తూ ఉన్నత చదివి భారత రాజ్యాంగ నిర్మాతగా ఎదిగిన గొప్ప వ్యక్తి అని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్,,నాయకులు నర్రే సురేష్,,నిలిగొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ సేవలు కొనసాగించాలి

### - మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్

**మోత్కూరు, ఏప్రిల్ 13 (వార్త వేదిక సూర్య):**

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువుడు డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ సేవలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా



మోత్కూరులో ఆయన విగ్రహానికిబి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓ.యు. జే.ఏ.సీ నేత తొట్ల స్వామి యాదవ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్ర నాథ్, కొనతం యాకుబ్ రెడ్డి, బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు రచ్చ లక్ష్మి నర్సింహ్మా రెడ్డి ,మర్రి అనిల్ కుమార్ మండల అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్, పట్టణ అధ్యక్షులు జంగ శ్రీనివాస్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు దబ్బేటి శైలజ, పట్టణ అధ్యక్షురాలు కట్ట, ఇంద్రజ్యోతి, బి.ఆర్.ఎస్ మండల నాయకులు గుంటి దేవా, గజ్జి మల్లేశం, తొంట భాస్కర్ , బొడ్డుపల్లి సతీష్, మొరిగాల శ్రీనివాస్ , జంగ శివ ,బోడ భాస్కర్ బందెల శ్రీనివాస్, గసగాని రాజేష్, మెరుగు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చమ్మకు నివాళులర్పించిన కిషోర్ కుమార్

**మోత్కూరు ఏప్రిల్ 14( వార్త వేదిక సూర్య):**

మోత్కూరు మండలం దాచారం గ్రామంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకుడు నేవూరి ధర్మేందర్ రెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం నాడు దశదిన కర్మ సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నేత తొట్ల స్వామి యాదవ్, మోత్కూర్ మాజీ మార్కెట్ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్ర నాథ్, కొనతం యాకూబ్ రెడ్డి, బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్ , అడ్డ గూడూరు బి.ఆర్.ఎస్.అధ్యక్ష కార్యదర్శులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, చౌగోని సత్యం గౌడ్ , తొంట భాస్కర్, తలపాక మహేష్, బోడ భాస్కర్, మాజీ జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి, కుమార్, నరేందర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**వలిగొండ ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య):**

మండల పరిధిలోని నర్సాపురం, ఎం తుర్కపల్లి, దుప్పెల్లి గ్రామాలలో లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు



ధర పొందాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పలుసం సతీష్, కట్టెల నర్సయ్య, పలుసం వెంకన్న, ఏపిఎం జాని, సి.సి రవీందర్, నర్సింహ, కార్యదర్శులు చంద్రమౌళి, శ్రీనివాస్, మహిళా సంఘాల నాయకురాళ్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.










# బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్

- ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- జయంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే లు కుంభం, బీర్ల
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

సోమవారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం దగ్గర 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్సీ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులుమాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే స్వాతంత్రం తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో దేశం ముందుకు పోతుం దన్నారు. సమాజంలో బాధ్యతలను, పదవులను, సమాన విద్య, సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్ని అంబేద్కర్ రాజ్యాం గంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు. మూఢనమ్మకాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు.

చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు.

అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఎన్నో అవమానాలకు గురై, చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, జెపిసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కులాల సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి వసంతకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యామ్ సుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహా రావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, వివిధ సంఘ నాయకులు, ప్రజా ప్రతి నిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం

**చిట్యాల, ఏప్రిల్ 14(వార్త వేదిక):** మండలంలోని బోయగుబ్బ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీలు, బాలింతలకు మొదటి వెయ్యి రోజుల సంరక్షణ, పౌష్టికాహారం ప్రాధాన్యత, ఆరోగ్య రక్షణ, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్స్ ఆర్. సైదమ్మ, జె.నవనీత, ఏఎన్ఎం సరస్వతీ, ఆశా కార్యకర్త ఏ.స్రవంతి, గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, రామన్నపేట, ఏప్రిల్ 14(వార్త వేదిక):** బిజెపి ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీనుల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన సమసమజ స్వప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ పార్టీ అధ్వర్యంలో ఘన నివాళులు అర్పించి, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



బిజెపి సీనియర్ నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, కోమ్ము యాదయ్య, కట్కూరి బిక్షపతి, నకిరేకంటి సుదర్శన్, కొడారి వెంకటేష్ యాదవ్, కూనూరు సుధాకర్, కానుకుర్తి అంజయ్య, రుద్రా గణేష్, గుంటోజు కృష్ణమాచారి, పొట్లపెల్లి మురళి, నకిరేకంటి రవి, సంగిశెట్టి వేణుగోపాల్, వంగాల లక్ష్మణ్, మేడి మధు, బొడ్డుపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో అగ్నిమాపక వారోత్సవాలు

**రామన్నపేట, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాగ్‌యాడ్ లో నౌకకు అగ్నిప్రమాదం సంభవించి, విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది స్మారక అర్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక గల వారోత్సవాలు నిర్వహించబడుచున్నాయి. కర్తవ్యం



నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించడం వారి ఆత్మ శాంతి ప్రార్థించడం, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేయడం ఉద్దేశం, సోమవారం ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఫైర్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ అధికారి బి మధుసూదన్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఓ డి రామ్ నర్సయ్య ,ఆర్ బిక్కు ,మిర్జా షఫీ బెగ్, ఏం పాండు ,జె వెంకటేశం, గిరిజన రెడ్డి ,కృష్ణ, కోటా రవి ,ఇంద్రయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య):** మండలపరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన పోలేపల్లి రాము ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన పైళ్ల వెంకట్ రెడ్డి షాలిని దంపతుల సౌజన్యంతో వారి తల్లితండ్రులు సత్యనారాయన రెడ్డి రమణమ్మ ల జ్ఞాపకార్థం మృతుని కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వరకాంతం రాజేందర్ రెడ్డి, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మంచోజు పరిపూర్ణ చారి, ఈతాప మల్లేశం, మొగిలిపాక నర్సింహా, ఎండి జహంగీర్, పోలేపల్లి వీర స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన నవ చైతన్య యువజన సంఘం నాయకులు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14(వార్త వేదిక):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలలో భాగంగా రామన్నపేట మండలం, నీర్నెముల గ్రామంలో నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



అక్షరమే ఆయన ఆయుధం, ఆత్మ విశ్వాసమే ఆయన ఇంధనం, దేశాభ్యుదయమే ఆయన జీవిత ధ్యేయంగా జీవించిన త్యాగశీలి ప్రజల్లో సమతను, మమతను కాంక్షించి బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన దేశప్రజల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత, భారత దేశ భాగ్య విధాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, ఎంప్లాయిస్ యూనియన్ గ్రామ గౌరవ సలహాదారులు నాగటి సోములు, నాగటి అంజయ్య, నాగటి యాదయ్య, బల్లెం సత్తయ్య, పెరుమండ్ల నవీన్, నాగటి లక్ష్మణ్, రవి,సంజీవ, మహేష్, కట్ట కుమార్, ఏభూషి రవి, నాగటి పరమేశ్, మధు, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 14,(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లోని కొరటికల్ రేగులకుంట రెవెన్యూ పరిధిలో ఆదివారం కురిసిన అకాల వడగళ్ల వర్షానికి మామిడి పంట నష్టపోయిన సామ లక్ష్మా రెడ్డి తోటను, వరి పంట నష్టపోయిన మధుగాని అంజయ్య రైతు వరి పొలాలను పరిశీలించి ఇంకా ఎవరైన నష్టపోయిన రైతులు ఉంటే వారి పంట పొలాలను పరిశీలించి పంట నష్ట వివరాలను సేకరించి రిపోర్ట్ ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు బాధిత రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి,



తాజా మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల నాయకులు బాషబోయిన పాపయ్య , మామిడి మోహన్ రెడ్డి, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అస్వస్థతకు గురైన నెమలి

### అటవీశాఖ అధికారులకు అప్పగించిన రైతులు

**మోత్కూరు ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య)** వ్యవసాయ పొలంలో నీరు పెట్టేందుకు (బల్సూర్ కుంట)కు సోమవారం ఉదయం పట్టణానికి చెందిన దేవరపల్లి అశోక్ రెడ్డి అనే రైతు నెమలి అస్వస్థత కు గురై నేలపై పడి ఉండటంతో ఆయన వెంటనే పోలీసులకు సమాచారం అందించి, నేరుగా ఆ నెమలిని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. అక్కడినుంచి సంబంధిత సిబ్బందిని సంప్రదించి వెంటనే స్థానిక వెటర్నరీ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు నెమలి"ని అప్పగించారు.

ఈ సందర్భంగా అటవీశాఖ బీట్ ఆఫీసర్ కృష్ణయ్య మాట్లాడుతూ నెమలిని మెరుగైన చికిత్స చేయించి నెమలి పూర్తి స్థాయిలో కోలు కున్న తర్వాత మళ్లీ యధావిధిగా అటవీ లోకి వదిలిపెడతామని తెలిపారు. అదే విధంగా వేసవి కాలం కావడంతో పక్షులు నీటి కోసం వ్యవ సాయ పొలాల వరకు నీటి కోసం అటవీ జంతువులు రావడం సహజమని, అటు వంటి జంతువులు హాని కలిగించకూడదని రైతులను కోరారు.

జాతీయ పక్షులు అస్వస్థతకు గురైన, ప్రమాదంలో ఉన్న రైతులకు కనిపించిన వెంటనే శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నెమలిని అప్పగించిన రైతు అశోక్ రెడ్డిని అటివిశాఖఅధికారులు అభినందించారు.

## వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### - పూలమాల వేసి నివాళులు అర్పించిన యువజన నాయకులు

**చిట్యాల, ఏప్రిల్ 14(వార్త వేదిక):** వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, జిల్లా నాయకులు అంతటి నర్సింహ్మ గౌడ్, నాయకులు కాటం సత్తయ్య, జనగాం సత్యనారాయణ, అంశాల సత్యనారాయణ, అంతటి రాజు, చింతకింది వెంకటేష్, చిత్రగోని శ్రీశైలం, దేశబోయిన మల్లేష్, ఏనుగు సుధాకర్ రెడ్డి, వట్టిపల్లి యాదులు, కర్నాటి మల్లారెడ్డి, ఖాజాపాషా, అరూరి హరికృష్ణ, అరూరి శివ కుమార్, అంశాల శ్రవణ్



కుమార్, బైకాని నాగరాజు, గోలి మహేష్, మేడి మల్లేష్, మేడి మహేష్, దొండ యాదయ్య, చిత్రగోని యాదయ్య, నాతి స్వామి, మేడి స్వామి, మంకాల లింగస్వామి, పుల్లయ్య, గోలి నరేష్, గోలి సురేష్, గోలి అరవింద్, మంకాల శ్రీను, మేడి సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకుడి జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14(వార్త వేదిక):** మండలంలోని కక్కిరేణి గ్రామంలో బెస్ట్ సేవా సొసైటి వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య 69వ జన్మదిన వేడుకలను సోమవారం ఐకేపి వరి ధాన్యం కొనుగోలు



కేంద్రంనందు ఆనందోత్సవంతో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. సమాజ సేవకులైన బుక్కా ఈశ్వరయ్య కక్కిరేణి గ్రామంలో అనేక సామాజిక అంశాలపై పాఠశాలకు, వృద్దులకు, విద్యార్థులకు, అంగవైకల్యం ఉన్నవారికి , యువతకు అందిస్తున్న సహాయ సహకారాలు మరువ లేనివని గ్రామ పెద్దలు కొనియాడారు. మాతృభూమిపై గల మమకారంతో అందిస్తున్న సహాయ సహకారాలకు మేము రుణపడి ఉంటామని, వారు ఈలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, భగవంతున్ని కోరుకుంటున్నామని, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిట్ట కృష్ణారెడ్డి, సోమేశ్వర రావు, నల్ల యాదయ్య, బెస్ట్ సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు, కన్నెబోయిన యాదయ్య, బుర్ర నాగేష్, దుకేందర్, ప్రసాద్, నరసింహా, మాధురి, యాదమ్మ, అనిత, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 14/04/2025, సోమవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 35,49,759/-**

**శ్రీ స్వామి వారికి 1800 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 90,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 3,06,500/- |
| కైంకర్యములు | - | 1,500/- |
| సుప్రభాతం. | - | 14,100/- |
| బ్రేక్ దర్శనం. | - | 2,70,600/- |
| వ్రతాలు | - | 1,46,400/- |
| వాహన పూజలు | - | 12,700/- |
| VIP దర్శనం | - | 5,10,000/- |
| ప్రచారశాఖ | - | 1,02,900/- |
| పాతగుట్ట | - | 45,020/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,98,500/- |
| యాదఋషి నిలయం | - | 1,00,600/- |
| సువర్ణ పుష్పార్చన | - | 69,400/- |
| శివాలయం | - | 18,200/- |
| శాశ్వత పూజలు. | - | 95,000/- |
| పుష్కరిణి | - | 1,250/- |
| ప్రసాదవిక్రయం | - | 13,04,610/- |
| లాకర్స్ | - | 360/- |
| అన్నదానం | - | 39,884/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 20,000/- |
| ఇతరములు | - | 2850/- |











## మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, కిన్నెర అంజి, కంచర్ల ఆనంద్ రెడ్డి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ఘనంగా విషుఖని మహోత్సవం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):**



విషుఖని మహోత్సవం( కేరళ ఉగాది) సందర్భంగా పట్టణంలోని రామగిరిశ్రీ అయ్యప్ప దేవాలయంలో నిర్మాల్య దర్శనం, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలయ్య కమిటీ చైర్మన్ కొలనుపాక రవికుమార్, గురు స్వాములు నోముల శ్యామ్, కలిశాన్ అశోక్, కమిటీ సభ్యులు బండారు వెంకన్న, లక్ష్మణ్ గౌడ్, అలివేణు, గాలి బ్, మహేష్, కలగోని కొండల్, మేడం విశ్వ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ లు మాట్లాడుతూ స్వతంత్ర భారతానికి బిఆర్ అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగం అని ఈ రాజ్యాంగాన్ని 120 సార్లకు



పైగా సవరణలు చేసిన బడుగు బలహీన వర్గాల క అభివృద్ధి కోసం ఒక్కసారి కూడా సవరించకపోవడం దారుణమని అగ్రవర్ణాలు పరిపా లించినన్ని రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చినటువంటి ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందే విధంగా ఓటును వేసుకోవాల్సిన అవసరం ఉందని అంత పెద్ద మేధావి అయినటువంటి బిఆర్ అంబేద్కర్ కి అవమానాలు ఓటమిలు ఎదురయ్యాయని ఇప్పటికైనా అతని జయంతిని పురస్కరించుకొని బహుజనులు ఏకంగాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ ప్రభుత్వం అధికారికంగా చేయడం అర్హనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్ అధికార ప్రతినిధి పుట్టా వెంకన్న గౌడ్ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సొల్లేటి లక్ష్మీనాచారి నాగరాజుగౌడ్ సింగం రమేష్ యాదవ్ హరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అరుంధతి మేధావుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ పట్టణంలోని డీఈవో ఆఫీస్ ముందు నిర్వహించిన భారతరత్న డా,,బి.ఆర్ అంబేద్కర్ 134వ,జయంతి కార్యక్రమంలో అరుంధతీయ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి



ఘనంగా నివాళులు అర్పించడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా,,బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలో నే గొప్ప భారత రాజ్యాంగాన్ని రాసిన గొప్ప మేధావి నిమ్నజాతి వర్గాల ప్రజల హక్కుల కొరకు పోరాడిన గొప్ప ప్రపంచమేధావి అని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు వారి ఆశయాలను మా సంఘం ఆధ్వర్యంలో ముందుకు తీసుకెల్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి నిరంతరం కృషిచేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘం గౌ,,ముఖ్య సలహాదారు గుండ్లపల్లి నరహరి, సభ్యులు సురారపు ఆంజనేయులు, బత్తుల అంజయ్య, చందపాక నరేశ్ మరియు పోతేమ్ ఇద్దయ్య పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను,పదవులను పొందగలుగుతున్నారు.

### -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను,పదవులను పొందగలుగు తున్నా రని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం డిఈఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే తాను ఐఏఎస్ కాగలిగానని, అదేవిధంగా భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య, సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను ఈరోజు నుండే అమలులోకి తీసుకురానుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఈ రోజే భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. మూఢనమ్మకాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే



మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు.

శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. నిమ్న కులం లో పుట్టి ఎన్నో అవమానాలకు గురై ,చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా



నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా సమానత్వం కోసం ప్రజాతంత్ర శక్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో

అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఇన్చార్జి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ , బీసీ సంఘ నాయకులు చక్రహరి రామరాజు ,ఇతర నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.

ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# అసిఫ్ నగర్ కాలువ నిర్మాణం మరమ్మత్తులు చేపట్టాలి: సిపిఎం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):**
నెమలి కాలువ నుండి పరడ వరకు ఆసిఫ్ నగర్ కాలువ మరమ్మత్తులు చేపట్టి చెరువులు నింపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్ దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కట్టంగూరు మండల సమగ్ర అభివృద్ధికై జరుగుతున్న పాదయాత్ర మునుకుంట్ల పరడ కల్మేర దుగినెల్లి వరకు కొనసాగింది పరడ లో జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ మండలంలో సాగునీటి వనరులైన అసిఫ్ నగర్ కాలువ నిజాం కాలంలోనే నిర్మించిన దానిని ఏళ్లు గడుస్తున్నా కాలువలో చెట్లు పొదలు తొలగించకపోవడం కాలువలకు ఉన్న తూముల షటర్లు మరమ్మత్తులు చేయకపోవడంతో చెరువులు కుంటలు నీళ్లు అందలేకపోతున్నాయని అన్నారు కాలువ నిర్మాణాలు చేయకపోవడం ప్రభుత్వాన్ని నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు మండలంలో గ్రామానికి వెళ్లడానికి రోడ్డు మొత్తం గుంతలు పడి తీవ్ర ఇబ్బంది అవుతున్న మరమ్మత్తులు చేపట్టలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. కల్మేర నుండి షాపల్లి వరకు తక్షణమే తారు రోడ్డు నిర్మాణం చేయాలని




డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకొచ్చి 16 నెలలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి అన్నారు. పెన్షన్లు పెంచుతామని హామీ ఏమైందని ప్రశ్నించారు. స్థానిక సంస్థలు ఎన్నికలు సకాలంలో నిర్వహించకపోవడం వలన కేంద్రం నుండి వచ్చే నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు అయినా పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఒక్కరికి ఇచ్చిన పరిస్థితి లేదని ఆరోపించారు.

అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పరడలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

సిపిఎం ప్రజాపోరు పాదయాత్ర రథసారథి సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు బృందం సభ్యులు చిలుముల రామస్వామి, మురారి మోహన్ ,జాల రమేష్, గడగోజు రవీంద్ర చారి గర్ధ సతీష్ జాల ఆంజనేయులు, చిలుకూరి సైదులు, ముసుకు రవీందర్, చిలుకూరి జ్యోతి, సోషల్ మీడియా ఇంచార్జ్ ఆదిమల్ల సుధీర్ మండల కమిటీ సభ్యులు కట్ట బక్కయ్య కొండూరు సత్తయ్య ఉడుగుండ్ల రామకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ ప్రసాద్ విజయ పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్, కా.జార్జిరెడ్డిల స్ఫూర్తిని కొనసాగిస్తాం...

### పి.డి.ఎస్.యు పూర్వ విద్యార్థుల మార్నింగ్ వాక్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):**
ప్రపంచం గర్వించదగిన మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి మరియు ఉస్మానియా అరుణతార పిడిఎస్ యు వ్యవస్థాపకుడు, యువ మేధావి కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో పిడిఎస్ యు ప్రస్తుత, పూర్వ విద్యార్థులు ఎన్జీ కాలేజీ నుండి గడియారం సెంటర్ మీదుగా ఎన్జీ కాలేజీ వరకు మార్నింగ్ నిర్వహించారు. "జీనా హైతో మర్నాసికో – కదం కదం ఫర్ లడ్నా సికో" సేవ్ ఇండియా – సేవ్ కాన్స్టిట్యూషన్" నినాదాలతో ప్రదర్శన చేయడం జరిగింది.

ఈ మార్నింగ్ వాక్ లో పి డి ఎస్ యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కే పర్వతాలు, పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడూరు జానకిరామ్ రెడ్డి, పూర్వ జిల్లా అధ్యక్షులు గుండె వెంకటేశ్వర్లు, పిడిఎస్ యు ప్రస్తుత జిల్లా కార్యదర్శి పోలే పవన్ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డిలు దేశంలో అసమానతలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. హిందూమతంలోని ఫాసిస్టు విధానాలను, మూఢనమ్మకాలను వ్యతిరేకించారనీ, తరతరాలుగా సాంప్రదాయాలు, కట్టుబాట్ల పేరిట దళిత, బహుజనులను విద్యకు దూరం చేసిన అగ్రకుల బ్రాహ్మణీయ సాంస్కృతికి వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. అంబేద్కర్ జార్జిరెడ్డిలు ఇద్దరూ కూడా హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా మానవీయ విలువల కోసం




పోరాటాలు చేశారని అన్నారు. అనేక అవమానాలను ఎదుర్కొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలోని అట్టడుగు వర్గాల వెనుకబడిన దళిత, బహుజన అభివృద్ధి కోసం ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని నిర్మించాడని తెలిపారు. కామ్రేడ్ జార్జిరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో మనువాద శక్తుల అరాచక ఆధిపత్యాన్ని ఎదిరించి, అణగారిన వర్గాల విద్యార్థులకు బిగిపిడికిలి జెండాను అందించాడని, జార్జి రెడ్డి ఇచ్చిన "జీనా హైతో మర్నాసికో– కదం కదం పర్ లడ్నాసికో" నినాదం యావత్ విద్యార్థి లోకాన్ని తట్టి లేపిందని, ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి పునాదులు వేసిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల ప్రభావంతో, శ్రీకాకుళం, నక్సల్బరి, గోదావరి లోయ, ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో కామ్రేడ్ జార్జిరెడ్డి నాయకత్వాన 1972లో ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్ పురుడు పోసుకున్నదని తెలిపారు. పిడిఎస్ యు తెలుగు నేలపై అనేకమంది విప్లవ విద్యార్థి, యువ మేధావులను తయారు చేసిందని తెలిపారు. కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయాలు, అరాచకాలకు వ్యతిరేకంగా, మతోన్మాద ఫాసిస్టు పరివారశక్తుల ఆగడాలకు వ్యతిరేకంగా ప్రగతిశీల విద్యార్థి సంఘాన్ని స్థాపించాడని అన్నారు.

కామ్రేడ్ జార్జి రెడ్డి విద్యాసంస్థల్లో భూస్వామ్య హిందుత్వ భావజాలాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడని, జార్జిరెడ్డిని ఏ విషయంలోనూ ఎదుర్కోలేని ఏబీవీపీ మతోన్మాద కిరాయి గుండాలు అంబేద్కర్ జయంతి రోజే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అత్యంత కిరాతకంగా కత్తులతో పొడిచి 1972లో ఏప్రిల్ 14న హత్య చేసి వికృతానందం పొందారని అన్నారు. జార్జి మిత్రులు పిడిఎస్ సంస్థను తెలుగు నేలంతా విస్తరింపజేసి అన్ని విద్యాలయాలను విప్లవ ప్రాంగణాలుగా మార్చి పిడిఎస్ యు విప్లవ విద్యార్థి చరిత్రను మరింత ఎరుపెక్కించారని కొనియాడారు.

జార్జి రెడ్డి అందించిన స్ఫూర్తితో జంపాల, శ్రీపాద శ్రీహరి, చేరాలు, వరహాలు, సాంబయ్య, మధుసూదన్ రాజ్, మారోజు వీరన్న, రంగవల్లి లాంటి ఎందరో మెరికల్లాంటి విద్యార్థి నాయకులు ప్రజా ఉద్యమంలోకి అడుగు పెట్టారని అన్నారు.ఈ మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పిడిఎస్ యు ప్రస్తుత, పూర్వ విద్యార్థి నాయకులు ఇందూరు సాగర్, సిహెచ్ గురూజీ, రవీందర్ రెడ్డి, పందుల సైదులు, ఊదరి వెంకటేశ్వర్లు, వైద్యుల సత్యనారాయణ, బీవీ చారి, బొంగరాల నరసింహ, కే అనంతరెడ్డి, గద్దపాటి సురేందర్, సిహెచ్ సుధాకర్ రెడ్డి, పి వెంకులు, తోట నరసింహ చారి, ఏడుకొండలు, దుర్గయ్య, గూడూరు సునీత, సింధు, గంగ, వెంకట్ రెడ్డి, కట్టు వెంకటరెడ్డి, ప్రభాకర్, మొండి శేఖర్, సైదులు, లింగస్వామి, శేఖర్ రెడ్డి, దశరథ, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### - 19న కార్మిక సంఘాల జిల్లా సదస్సు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):**
కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించాలని కోరుతూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని నల్లగొండ జిల్లా జాతీయ కార్మిక సంఘాల సదస్సు ఏప్రిల్ 19 టీఎన్జీవో భవన్లో నిర్వహిస్తున్నట్లు లిసిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సైదిరెడ్డి ,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బొంగురాల నరసింహులు పిలుపునిచ్చారు.

సోమవారం సిఐటియు ఆఫీసులో కార్మిక సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు .ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పచెప్పుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కార్మిక హక్కుల రక్షణ కోసం కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తదితర సౌకర్యాల కోసం కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మే 20న దేశవ్యాప్తంగా సంఘటిత సంఘటిత రంగాల కార్మికులంతా సమ్మె నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఆ సమ్మె నల్గొండ జిల్లాలో జయప్రదం కావడం కోసం ఏప్రిల్ 19 ఉదయం 10 గంటలకు టీఎన్జీవో భవన్లో సమ్మె సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లాలోని అన్ని రంగాల కేంద్ర ప్రభుత్వ సంఘాలు ఫెడరేషన్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో ఎండి సలీం, బాణాల పరిపూర్ణాచారి, ఆర్.ఆచారి, బొడ ఇస్తారి, ఎన్నామల్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని డీఈఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ , మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య , పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన ఆయన చేసిన పోరాటం, సేవలను కొనియాడారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** స్థానిక నల్గొండ హైదరాబాదు రోడ్లో గల వివేకానంద విగ్రహం వద్ద అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ టఏఎస్ డబ్ల్యూ ఓ టి మ్ ఈ వారి ఆధ్వర్యంలో ప్రారంభించిన చలి వేంద్రం వద్ద సోమవారం అన్వి ఫౌండేషన్ చైర్మన్ ఇటికాల శ్రీకాంత్ సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇటికాల శ్రీకాంత్, సోషల్ యాక్టివిస్ట్ సాదిక్ పాషా లు పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు చైర్మన్ సురకారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రోజు చల్లని నీటితోపాటు వారానికి ఒకసారి మజ్జిగ పంపిణీ చేయడానికి సహకరిస్తున్న ఏ ఎస్ డబ్ల్యూ ఓ టీం కి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో తమ వంతుగా సహకారం అందించిన ఇటికాల శ్రీకాంత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సాదిక్ పాషా చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలు ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ఇన్స్పిరేషన్గా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కంచర్ల రఘురాంరెడ్డి, పాలకూరి నర్సింహా గౌడ్, అయితరాజు ప్రసాద్, చర్లపల్లి అశోక్, ఇటికాల సైదులు, దోనాల లింగారెడ్డి, దేప నవీన్ రెడ్డి, కట్టెబోయిన సంజీవ యాదవ్, మందడి రామ్ రెడ్డి, యలిజాల శంకర్, తుమ్మలపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** నల్గొండ పట్టణ కేంద్రంలోని స్థానిక డిఈఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ,




మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న లు మాదిగ మాట్లాడుతూ నేటి యువత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని విద్య, సామాజిక , సంక్షేమ రంగాలలో ముందుండాలని అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగంగా తన ఇద్దరు చిన్న పిల్లల ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలిపెట్టిన గొప్ప మహనీయుడు, దార్శనికుడు, ఆదర్శవంతుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు మాదిగ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గట్టు మల్లన్న మాదిగ, భాషపాక చంద్రశేఖర్, శ్రీనివాసు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ దేవయ్య మాదిగ, ఇద్దయ్య, కోటేశ్వరి, బిపంగి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మే 3న నల్లగొండలో జరిగే ఆమ్ఆద్మీ పార్టీ రాష్ట్రస్థాయి కార్యకర్తల శిక్షణని విజయవంతం చేయాలి

### ఆమ్ఆద్మీ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి డాక్టర్ అన్సారి

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య):** మే 3న నల్లగొండలో జరిగే ఆమ్ఆద్మీ పార్టీ రాష్ట్రస్థాయి కార్యకర్తల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి డాక్టర్ అన్సారి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలోని స్థానిక హాజ్ భవనంలో చలో నల్లగొండ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్సారీ మాట్లాడుతూ.. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్రస్థాయి




కార్యకర్తల సమావేశాన్ని మొట్టమొదటిసారిగా నల్లగొండలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశంలో కార్యకర్తలకు రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జరగబోయే ఎన్నికల్లో తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీ జెండా ఎగరేవేయడం ఖాయమన్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అమ్ ఆద్మీ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యార యర శ్రీను, నాయకులు కుతుబుద్దిన్, అద్దంకి రవీందర్, రాజమల్లయ్య,అశోక్, ఉష ప్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** నల్లగొండ పట్టణంలో బజార్ హమాలి యూనియన్ ఆఫీస్ వద్ద భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీ సలీం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న. ఇప్పటికీ దళితులను అనచవేత గురవుతున్న పరిస్థితి ఉందన్నారు గతంలో మనువాదం ఏ రకంగా భారతదేశంలో విస్తరించి ఉన్నదో ఆ మనువాదాన్ని ఈరోజు పెంచి పోషిస్తున్న బిజెపి ప్రభుత్వం బ్రాహ్మణ విధానాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తూ దళితుల్ని గిరిజనులు వెనుకబడి తరగతి. అణచివేస్తూ దాడులు దౌర్జన్యాలు దుర్మార్గమైన ఆలోచన బిజెపి ప్రభుత్వం. చేస్తున్నది. బ్రిటిష్ కాలంలో ఉన్న కార్మిక చట్టాలను. పనిగంటలు తగ్గించాలని కనీస వేతనాలు అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ చట్టాలు కార్మికులు పోరాడి తెచ్చుకున్న అనేక మంది కార్మికుల బలిదాన ఫలితంగా కార్మిక చట్టాల్ని కాలరాస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాజీ కౌన్సిలర్, సిఐటియు నాయకులు అవుట. రవీందర్ మాట్లాడుతూ. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కుల వ్యవస్థను భారతదేశంలో ఉన్నది శాస్త్ర సాకేతిక రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ కూడా మనిషిని మనిషిలాగ చూడలేని స్థితి దుర్మార్గమైన ఆలోచన ఉన్నది వీటన్నిటి



రూపుమాపడం కోసం సిఐటియు ఆధ్వర్యంలో. . ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ సాధన ఉద్యమాలు నిర్వహించాలని సిఐటియు ఆల్ ఇండియా పిలుపుమేరకు సిఐటియు నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు బజార్ హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని.. కార్మిక హక్కులు కాలు రాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా.మే 20వ తారీకు నాడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడం కొరకు కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు . అద్దంకి నరసింహ పాక లింగయ్య. సలోజు సైదాచారి గంజి నాగరాజు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లురవీంద్ర కుమార్ . హారేష్ మారయ్య.. చీమల రాజు వీరయ్య చిన్న బాబు స్వామి అంజయ్య. తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ రూపకర్త, విద్యావేత్త ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నల్గొండ పార్లమెంట్ ఎస్ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు బక్కతోళ్ళ ఇస్తారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ మాజీ ఇంచార్జి. ఎల్.వి .యాదవ్ ముఖ్య అతిధిగా హాజరైనారు.

ఈ సందర్భంగ వారివురు మాట్లాడుతూ దేశంలోని ప్రజల



మధ్య అసమానతలు ఉండకూడదని ప్రజలందరూ సమానమేనని అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారని, భారత రాజ్యాంగ నిర్మాణం చేపట్టి ప్రజలందరికీ బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లను కల్పించి వారు ఉన్నతికి కృషి చేశారని ఈరోజు ప్రజలందరూ చదువుకునే హక్కు కల్పించి సామాన్యునికి సైతం నాయకులుగా మారే అవకాశం కల్పించిన ఘనత ఆయనదేనని తెలిపినారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, ఆకునూరి సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు బెస్త, ఎం. కే .ఐ. సిద్ధిక్, గంగాధర్ స్వరాజ్, భూతం వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, కాంచనాపల్లి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయం కోసం కృషి చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగానల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మర్రిగూడ బైపాస్ రోడ్లో, డీఈఓ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. డీఈఓ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన కార్యక్రమంలోపలువురు దళిత నాయకులు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సిద్ది కోసం ప్రయత్నం చేయాలని కోరారు.

ప్రపంచంలోనే అతిపెద్దదైన అంబేద్కర్ విగ్రహాన్ని కెసిఆర్ హైదరాబాదులో ఏర్పాటు చేశారని, నూతనంగా నిర్మించిన సెక్రెటేరియట్ కు అంబేద్కర్ పేరు పెట్టారని, దళితుల కోసం అనేక పథకాల ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి దోహదపడ్డారని,ముఖ్యంగా 10 లక్షల రూపాయల దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళిత కుటుంబాలన ఆర్థికంగా అభివృద్ధి పరచడానికి ప్రయత్నం చేశారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించి దళితుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అదేవిధంగా ఇప్పటికే 1100 మందికి నల్గొండ నియోజకవర్గంలో దళిత బందు మంజూరి ప్రొసీడింగ్స్ ఇచ్చామని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని నిలుపు వేసిందని వెంటనే ప్రొసీడింగ్ ఇచ్చిన



దళితులందరికీ దళిత బంధు కింద పది లక్షల రూపాయలు బ్యాంక్ ఖాతాలో వెంటనే జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొర్ర



సుధాకర్ నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,మైనం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, మాజీ కౌన్సిలర్ గున్రెడ్డి యుగంధర్ రెడ్డి, మాతంగి అమర్ బిపంగి యాదయ్య, కందుల లక్ష్మయ్య,పేర్ల అశోక్, వింజమూరు లక్ష్మణ్, బీపంగి కిరణ్, దొడ్డి రమేష్, సతీష్, నాగయ్య, ఖతర్నాక్, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులు సూచించిన మార్గంలో పయనించాలి

### - బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగం రచించిన మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు అని కొనియాడుతూ వారు సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు డా నాగం వర్షిత్ రెడ్డి కోరారు.బిజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చిత్ర పటానికి నాగం వర్శిత్ రెడ్డి గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అదే విధంగా డిఇవో కార్యాలయం దగ్గర వున్న అంబేద్కర్ గ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని ఉద్దేశపూర్వకంగా ఓడించి అవమానపర్చారని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ కి



భారతరత్న ఇవ్వకపోగా కనీసం పార్లమెంట్లో అంబేద్కర్ది ఫోటో పెట్టలేక పోయారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక అంబేద్కర్కి భారత రత్న ఇచ్చి పార్లమెంట్ హాల్లో అయన ఫొటో పెట్టి గౌరవించిన పార్టీ మా బిజెపి పార్టీ అని అన్నారు. అంబేద్కర్ జీవితంలో ముఖ్యమైన ఘట్టాలతో ముడిపడిన ఐదు ప్రదేశాలను పంచతీర్థ క్షేత్రాలుగా అభివృద్ధి చేసింది నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అని తెలిపారు.

అంబేద్కర్ ఆశయ సాధనలో బిజెపి ప్రభుత్వం దళితులకు అనేక సంక్షేమ పథకాలను కల్పించడం జరిగినదన్నారు.

ఈ కార్యక్రమంలో బిజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లెబోయిన శ్యామ్ సుందర్ , బిజేపీ నాయకులు పిల్లి రామరాజు,బిజెపి దళితమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత ముత్యాలరావు, బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగ స్వామి,బీజేపి జిల్లా నాయకులు బీపంగి జగ్జీవన్ రామ్ ,పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకన్న, చింత శివరామ కృష్ణ,శాంతి స్వరూప్, రావెల కాశమ్మ,గూగులోతు తార, తగితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డు పెద్ద బండలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతి వేడుకలను 20వ వార్డు పెద్ద బండ సెంటర్ లో కెవిపిఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20వ వార్డు మాజీ కౌన్సిలర్లు ఎండి సలీం, గోగుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నరసింహ కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు కోట సైదులు, వార్డు టిఆర్ఎస్ నాయకులు జక్కల జానీ దాసరి ఆనంద్, కెవిపిఎస్ పట్టణ నాయకులు బచ్చలకూరి రాధాకృష్ణ పాత లింగయ్య మన్నె శంకర్, ఆమంచి శ్రీనివాస్ ఆవుట రవీందర్ బొల్లు రవీందర్ బత్తుల నరేష్ బొజ్జ సైదులు బచ్చల కూరి పాపయ్య తేలకలపల్లి శ్రీను, చింత ఎల్లయ్య విద్యార్థులు వార్డు ప్రజలు పాల్గొన్నారు. తదనంతరం వ్యాచారచన పోటీలో పాల్గొన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయడం జరిగినది. వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ అక్కడికి వచ్చిన నాయకులందరికీ అంబేద్కర్ జీవిత చరిత్ర కు సంబంధించిన పుస్తకాలు అందజేయడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమానికిసహాయ సహకారాలదాతలు దాసరి లింగస్వామి,మధు, బొజ్జ సైదులులకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.



## ప్రతిఘటన పోరాటాలు చేద్దాం...

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14. (వార్త వేదిక సూర్య):** ఏప్రిల్ మాసం మహనీయులు స్ఫూర్తితో వివక్ష రూపాలపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. సోమవారం దొడ్డి కొమురయ్య భావనంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ప్రపంచ మేధావి విజ్ఞానయోధుడు దేశంలో అంటరానితనం రూపుమాపి కుల నిర్మూలనకు బాటలు వేసి పరిపాలన సౌలభ్యం కోసం భారతదేశానికి రాజ్యాంగం రచించిన మహా యోధుడని, విద్యా వైద్యం ప్రజలందరికీ చేరువ కావాలని అంబేద్కర్ ఎన్నో కలలు కన్నారని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు అడుక్కుంటే వచ్చేది బిక్షం పోరాడితే వచ్చేది హక్కు కాబట్టి ప్రజలందరూ చైతన్యమై హక్కుల కోస%ం పోరాడాలని అన్నారు. మహనీయులు చూయించిన పోరాటాల మార్గం కొనసాగిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు పేద ప్రజల హక్కులు కాపాడాలని ముఖ్యంగా మనువాదుల చర నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కుల వివక్ష అంటరానితనం కు వ్యతిరేకంగా సామాజిక పోరాటాలు కొనసాగించాలని అప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి రాబోయే కాలంలో సామాజిక ఆర్థిక సమానత్వంపై కులవివక్షరూపాలపై ప్రజలను చైతన్యం చేస్తూ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమం



లోఅవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహ, బొల్లు రవీందర్, గీత సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న,ఆవుట రవీందర్, పరిపూర్ణ చారీ అద్దంకి నర్సింహా, పామునుగుండ్ల అచ్చలు, బసవయ్య ,తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## నేడు చౌటుప్పల్‌కు మాజీ మంత్రి బాబుమోహన్ రాక



చౌటుప్పల్,ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య): ప్రముఖ సినీ హాస్య నటులు పి బాబూ మోహన్ ఈనెల 15వ తేదీన మంగళవారం ఉదయం 11.30 గంటలకు చౌటుప్పల్ పట్టణంలోని అమ్మా నాన్న అనాధుల ఆశ్రమాన్ని సందర్శించనున్నారు. తన కుమారుడు పి.పవన్ జ్ఞాపకార్థం సమాజంలో పేదరికంతో మగ్గుతున్న దీనులకు విద్య, వైద్యం, ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో రెండు రోజుల క్రితం ప్రారంభించిన "పవన్" బాబూ మోహన్ చారిటబుల్ ట్రస్ట్" కార్యకలాపాల గురించి అక్కడే విలేకరుల సమావేశంలో వివరించడం జరుగుతుంది.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని శ్రీ ఆందోల్ మైసమ్మ నుంచి చెరువుగట్టుకు పాదయాత్ర

### అమ్మవారికి పూజలు చేసి పాదయాత్ర చేపట్టిన అభిమాని యాదగిరి




చౌటుప్పల్, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరుతూ ఆయన వీరాభిమాని చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన బోదుల యాదగిరి మంగళవారం మండలంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం లో పూజలు చేసి నార్కట్ పల్లి మండలంలోని చెరువుగట్టు వరకు పాదయాత్రను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు యాదగిరి ని అభినందిస్తూ సన్మానాలు చేసీ ఆయనతో పాటు కొంత దూరం పాదయాత్ర నిర్వహించారు.

## రాష్ట్ర పోలీస్ కంప్లయింట్ అథారిటీ సభ్యులుగా వర్రే వెంకటేశ్వర్లు నియామకం

మోత్కూరు, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం సదార్శపురం గ్రామానికి చెందిన వర్రే వెంకటేశ్వర్లులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమావారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. పేద , మధ్యతరగతి కుటుంభంలో జన్మించిన ఆయన తన చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాలు అలవార్చుకొని గతంలో ఎన్.ఎస్.యు.ఐ.రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విద్యార్థి, యువజన సమస్యలపై అనేక పోరాటాలు చేశారు ఉమ్మడి రాష్ట్రంలో . 2013 సంవత్సరం లో అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్ బాధ్యతలు స్వీకరించి...2016 సంవత్సరం వరకు సమర్ధతంగా పని చేశారు.ఈ సందర్భంగా వర్రే వెంకటేశ్వర్లు మోత్కూరు విలేకరులతో మాట్లాడుతూ



ప్రజల్లకు ఎలాంటి సమస్యలు ఉన్నా తనకు నేరుగా చెప్పుకోవచ్చని చెప్పారు.తనపై నమ్మకంతో రాష్ట్ర పోలీస్ కంప్లయింట్ ఆధారిటీ సభ్యులు గా అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య): భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామే ల్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నాడు మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలలవేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ తన చిన్నతనం నుంచే ఉద్యమ లక్షణాలు అలవార్చుకుని ... ఉన్నత చదువు చదివులు భారత రాజ్యాంగ నిర్మాత స్థాయికి ఎదిగారన్నారు. భారత రాజ్యాంగంలో బడుగు బలైన వర్గాలకు రిజర్వేషన్లు పెంచిన ఘనత అంబేద్కర్ తోటే సాధ్యమైందన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన ఆయన ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం ఉపేందర్ , మున్సిపల్ కమీషనర్ కే సతీష్



కుమార్ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు , మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నర్సింహ్మా, సిపిఐ జిల్లా నాయకులు చేడే చంద్రయ్య , పట్టణ కార్యదర్శి పులకరపు మల్లేశం, సిపిఎం జిల్లా నాయకులు బొల్లు యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల, శ్రీనివాస్ రెడ్డి, కూరెల్ల శ్రీరాములు, ఎర్రవెల్లి నర్సయ్య , సుంకిశాల అనిల్ కుమార్ , మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, ఎడ్ల భగవంత్, మెంట నగేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి,



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేస్తున్న మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

# ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం మండలంలో వివిధ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు.

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో...

చౌటుప్పల్ మండలంలోని దామెర గ్రామ సమీపంలో ఉన్న బాలాజీ గార్డెన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గడ్డ మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఇంధిర సత్తిరెడ్డి, కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి, సుర్వి యాదయ్య, రైతుబంధు నాయకులు కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, జి వెంకటేష్ యాదవ్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన



అంబేద్కర్ చిత్రపటం నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బోదుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, నాయకులు బోయ రామచంద్రం, కొరగాని లింగస్వామి, బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య, ఉదరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి ఆధ్వర్యంలో...

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దూడేల బిక్షంగౌడ్, రమణగోని శంకర్, తడక సురేఖ, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ముత్యాల భూపాల్ రెడ్డి, దాసోజు భిక్షమాచారి, గోశిక పురుషోత్తం ఉడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, కడారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

### సీపీఎం కార్యాలయంలో..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను చౌటుప్పల్ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు ఎండి పాషా, బండారు నరసింహ, బోదాసు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.






## ఈనెల 27న వరంగల్ రజతోత్సవ సభతో

# టీఆర్ఎస్ సత్తాను చాటాలి

- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం తప్ప ప్రజల గురించి పట్టించుకోవడం లేదు
- సత్తా ఉంటే రాజీనామా చేసి ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెలువు
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సవాల్

చౌటుప్పల్, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య): వరంగల్ లో ఈ నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సత్తాను చాటాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండలంలోని దామెర గ్రామ శ్రీ బాలాజీ గార్డెన్‌లో చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల పార్టీ ముఖ్య నాయకులతో సోమవారం బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, నరసింహ ల అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనే నాయకులకే రానున్న స్థానిక ఎన్నికలలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు వరంగల్ సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలని ప్రభాకర్ రెడ్డి కోరారు. మునుగోడు నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులు తప్ప కొత్తగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసింది ఏమీ లేదన్నారు. గ్రామాలలో తాను వేసిన శిలాఫలకాలు, అభివృద్ధి పనులే తప్ప మరి కొత్త పనులు చేపట్టలేదు అన్నారు. రాజగోపాల్ రెడ్డి కేవలం తన మంత్రి పదవి కోసం ఢిల్లీ చుట్టూ చెక్కర్లు కొడుతున్నారు తప్ప నియోజకవర్గంలోని ప్రజల గురించి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో ప్రజలు గెలుస్తారు తప్ప నాయకులు కాదని, పార్టీలు గెలుస్తాయి తప్ప లీడర్లు కాదన్నారు.

నీ వల్లనే మీ ఎంపీ గెలిచిందు అంటున్నావు కదా అంత దమ్ముంటే రాజీనామా చేసి ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలువాలని ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి సవాల్ విసిరారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడంతో రాజగోపాల్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, తన సొంత పార్టీ నాయకులనే అప్పుడు ధర్మరాజుగా పొగిడి ఇప్పుడు ధృతరాష్ట్రుడిగా వర్ణిస్తున్నాడని, మనకు మంత్రి పదవి రాదని తెలిసే తను ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని, అతను ఎప్పుడూ ఏం మాట్లాడతాడో ఏ పార్టీలో ఉంటాడో అతనికి అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నాడని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాజగోపాల్ రెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మునుగోడు ప్రజలు బాధపడుతున్నారని, అతనికి ఇవే చివరి ఎన్నికలని మరోసారి అటువంటి పొరపాటు చేయమని ప్రజలే బహిరంగంగా చెబుతున్నట్లుగా ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నందుకు ప్రజలు ఆవేదన చెందుతున్నారని, మళ్లీ బీఆర్ఎస్ రావాలని, కెసిఆర్ యే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే విజయ ఢంకా మోగిస్తారని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సుర్వి యాదయ్య, ఎం దయాకం -చారి, కిష్టయ్య, ఢిల్లీ మాధవరెడ్డి, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, మాజీ జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, తాడూరి పరమేష్, రిక్కల భాస్కర్ రెడ్డి, ఆందోజు శంకరాచారి, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, జి వెంకటేష్ యాదవ్, ఊడుగు మల్లేశం, సుర్కంటి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘట్టుప్పలలో ఘనంగా శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ స్తంభ(శంఖు) స్థాపన

గట్టుప్పల, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య): మండల కేంద్రంలో ప్రముఖ ప్రాచీన దేవస్థానమైన శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో, సోమవారం దేవాలయ నిర్మాణానికి స్తంభ(శంఖు)స్థాపన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. తెల్లవారుజామున గణపతి పూజ,స్వస్తివాచనం, వాస్తుపూజ మరియు నవగ్రహపూజ,హోమాలు కీసరగుట్ట ఆగమ శాఖ ప్రధాన అధ్యాపకులు బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి గణపతి శర్మ, బ్రహ్మశ్రీ మాడ పాపయ్య శర్మ,శివ శ్రీ పురాణ మఠం శివానందం అయ్యవారు,బ్రహ్మశ్రీ మాడ సుధాకర్ శర్మ,బ్రహ్మశ్రీ మాడా వెంకటరమణ శర్మ,శివశ్రీ పురాణమఠం విద్యాసాగర్ అయ్యవారు,బ్రహ్మశ్రీ పాల పవన్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వేదమంత్రాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకొని నవధాన్యాలను సమర్పించి తీర్థ ప్రసాదాలు తీసుకుని స్వామివారి అనుగ్రహం పొందారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.




భక్తులను సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు యిడం శ్రీనివాస్,అధ్యక్షులు యిడం



భాస్కర్,యిడం వెంకటేశం,మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం,మాజీ ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్, జెల్ల షణ్ముఖి, మాజీ సర్పంచ్ నామని జగన్నాథం,మాజీ ఎంపీటీసీ చెరిపెల్లి భాస్కర్,జెల్ల సూర్యకాంత్,దోర్నాల అంజయ్య,దోర్నాల నరేందర్, భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్**

**చౌటుప్పల్, ఏప్రిల్ 14, (వార్తా వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ పరిధిలోని వివిధ గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు నరసయ్య గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశాడని ఆయన అన్నారు. ఉదయం నుంచి కొనసాగిన ఈ కార్యక్రమాలు దేశ నిర్మాణంలో అంబేద్కర్ పాత్రను గుర్తు చేస్తూ ప్రజల్లో పెద్దఎత్తున చైతన్యం నింపాయి. ఈ వేడుకల్లో మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ రాజ్యాంగ



పీఠిక చదివించి వినిపించి, అక్కడికి హాజరైన ప్రజలతో ప్రమాణం చేయించారు.
ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేస్తూ వారి సేవలను గుర్తించారు. సామాజిక సమానత్వం, విద్యా హక్కు, శోషిత వర్గాల అభివృద్ధిపై అంబేద్కర్ కలలు కన్నారు అని నర్సయ్య గౌడ్ తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ హృదయపూర్వకంగా ఆచరించాలని, సమాజంలో చైతన్యం కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ దేశానికి అంబేద్కర్ సిద్ధాంతాలే ఈ సమాజాన్ని ముందుకు నడిపే మార్గదర్శకాలు కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ అధ్యక్షులు సాధు శ్రీనివాస్, అర్జున్ రెడ్డి, కౌన్సిలర్ మద్ది శ్రీధర్ , బాలరెడ్డి డివిజన్ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు. ప్రాంతమంతా ఉత్సాహవాతావరణం నెలకొంది.

# డా.బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం..

**గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి**

**చౌటుప్పల్, ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):**
భారత రాజ్యాంగ రూపకర్త. బడుగు బలహీన వర్గాల. అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా. భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్టు) సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక సామాజిక. న్యాయ. రాజకీయ. రంగాల్లో సమన్యాయం ఉండాలని ఆకాంక్షించి భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి మనకు అందించినమహా పురుషుడు సాహితీవేత్త. అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి వై ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ. భారతదేశ రాజ్యాంగ



నిర్మాత. భారతరత్న. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పలాలను దేశంలోని అన్ని వర్గాలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత భారత దేశ ప్రతి పౌరుని మీద ఉందన్నారు. అంబేద్కర్ కలలు గన్న అసమానతలు లేని సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు డివైఎఫ్ఐ సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ



సభ్యులు ఎండి. పాషా. అవ్వారీ రామేశ్వరి. నాయకులు బండారు నరసింహ. దండా అరుణ్ కుమార్ .ఎండి ఖయ్యూం. ఉష్కాగుల శ్రీనివాస్ .బత్తుల దాసు. బోదాసు నరేష్. బాతరాజు దశరథ. కృష్ణ. బొడ్డు అంజిరెడ్డి .బండారు విక్రమ్. చికూరు ఈ దయ. దాసరి ప్రకాష్ .బోయ యాదయ్య. తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజల అభ్యున్నతకు కృషిచేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్

**- మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్**

**చౌటుప్పల్, ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):**
పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప మహనీయుడని మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమా జంలో అంటరానితనం నిర్మూలనకి అక్షరమనే ఆయుధాన్ని ఎక్కు పెట్టిన దార్శనికుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి.న్యాయ, సామాజిక, ఆర్థిక,ఆధ్యాత్మిక, తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. రాజకీయ, ప్రజాస్వామ్య,సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆ మహనీయుడి ఆశయ సాధనలో భాగంగా నిరుపేద,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయ సాధికారత లక్ష్యంగా ప్రజా పాలన సాగుతోందని అన్నారు ఈ



కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు సుక్క రవీందర్, గ్రామ మాజీ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి మాజీ ఎంపిటి చిట్టంపల్లి శ్రీనివాస్



రావు,మునుకుంట్ల రాజు గౌడ్, మహ్మద్ గౌస్ ఖాన్,ఎలువర్తి రవిందర్, మీసాల మహేష్, గుర్రం పోచయ్య,శ్రీనివాస్, శ్రీకాంత్, నర్సింహ, జంగయ్య, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొనడం జరిగింది.అంబేద్కర్ సీనియర్ నాయకులు కొరగొని లింగస్వామి,బోదుల నర్సింహ, ఆరుట్ల యాదయ్య,ఉదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, మాట్లాడుతూ అంబేద్కర్ దళితులకే కాకుండా సంపంద వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి అని కొనియాడారు.డాక్టర్ అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త, రచయిత, బహుభాషావేత్త, పండితుడు మరియు వివిధ మతాల ఆలోచనాపరుడు.

1936 ఆగస్టు 15న, ఆయన అణగారిన వర్గాల ప్రయోజనాలను కాపాడటానికి, ఎక్కువగా శ్రామిక వర్గ ప్రజలను కలిగి ఉన్న ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు.

1942 సంవత్సరంలో ఆయన భారత గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలిలో కార్మిక సభ్యుడిగా నియమితులయ్యారు. 1946 సంవత్సరంలో, ఆయన బెంగాల్ నుండి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. అదే సమయంలో అతను తన "శూద్రుడు ఎవరు?" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ప్రచురించబడింది.

స్వాతంత్ర్యం తరువాత, 1947 సంవత్సరంలో, దేశ మొదటి ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మొదటి మంత్రివర్గంలో ఆయన న్యాయ మరియు న్యాయ మంత్రిగా నియమితులయ్యారు, కానీ 1951 సంవత్సరంలో, కాశ్మీర్ సమస్య, భారతదేశ విదేశాంగ



విధానం మరియు హిందూ కోడ్ బిల్లుకు సంబంధించి ప్రధాన మంత్రి నెహ్రూ విధానంతో విభేదాలను వ్యక్తం చేస్తూ, ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు.

రాజ్యాంగ ముసాయిదా కమిటీకి డాక్టర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఉన్నారు. ఆయన మూడు రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొన్నారు.

1932 సంవత్సరంలో, డాక్టర్ అంబేద్కర్ మహాత్మా గాంధీతో 'పూనా ఒప్పందం'పై సంతకం చేశారు, దీని ద్వారా దళిత తరగతులకు ప్రత్యేక ఓటర్లను డిమాండ్ చేసే ఆలోచనను ఆయన విరమించుకున్నారు (కమ్యూనల్ అవార్డు)1952 సంవత్సరంలో, కొలంబియా విశ్వవిద్యాలయం అతనికి %బూ.ఐ% డిగ్రీని ప్రదానం చేసింది. భారత రాజ్యాంగ రచనలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా. అనే శీర్షికతో నియమించబడింది. 1955లో ఆయన 'భాషా స్థితిపై ఆలోచనలు' అనే పుస్తకాన్ని ప్రచురించారు. 1990 సంవత్సరంలో,



ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' లభించింది. అన్నారు.. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బోదుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, మాజీ కౌన్సిలర్ కొరగొని లింగస్వామి, బోదుల నర్సింహ, ఆరుట్ల యాదయ్య, ఉదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, బోయ రామచంద్రం, ఆరుట్ల నర్సింహ, బోదుల రామచంద్రం, పురు శంకర్, ఉదరి నరేష్, పురు నరేష్, ఆరుట్ల రాజు,గణేష్,సాయి జీవన్, శశికిరణ్, విగ్నేష్, రాకేష్, సాయి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బోయ రాము, సుక్క సుదర్శన్, చింతల సాయిలు, పస్తం గంగ రాములు, తూర్పాటి శంకర్, ఉదరి నరసింహ, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## గణేష్‌కు ఘనంగా సన్మానం చేసిన దబ్బటి శేఖర్

**చౌటుప్పల్, ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడిపల్లి గ్రామంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా పర్యావరణ హిత ఔషధాల



తయారీతో అంశంపై పరిశోధన చేసిన ఊదరి గణేష్ డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు , సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ ఊదరి గణేష్ కు శాలువతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పరిశోధన చేయాలని ఇంతటితో మీ ప్రయాణం ఆగకుండా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డాక్టర్ గణేష్‌కు సూచించారు ఈ కార్యక్రమంలో ఇ .వెంకటేష్ ఊదరి శంకర్ , రత్నం ఫౌండేషన్ చైర్మన్ ఊదరి మల్లేష్ ,ఊదరి వెంకటేష్ , మల్లేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టరేట్ పట్టా పొందిన

# ఊదరి గణేష్‌కు ఘనంగా సన్మానం

**చౌటుప్పల్, ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):**
పర్యావరణ హిత అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందిన ఊదరి గణేష్ ని రత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఏసీపి కార్యాలయంలో చౌటుప్పల్ ఏసీపి ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి . సిఐ



మన్మధ కుమార్ చేతుల మీదుగా ఊదరి గణేష్‌ను పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానం చేసి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పరిశోధన చేయాలని గణేష్ ను సూచించారు ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు , సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్, రత్నం ఫౌండేషన్ చైర్మన్ ఉదరి మల్లేష్, గణేష్, శరత్ బాబు , ప్రవీణ్ , సురేష్ , పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

# 134వ జయంతి వేడుకలు

**తుర్కపల్లి, ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 134వ జయంతి సందర్భంగా పూల మాలలు



వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మండల నాయకులు కొక్కొండ లింగయ్య తూటి వెంకటేశం గడ్డమీది నరసింహ తలారి మాతయ్య ఆవుల కలమ్మ కోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలలో

# రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు

**వేరువేరుగా కార్యాలయాలలో నివాళలర్పించిన తహసిల్దార్, ఎంపిడిఓ**

**రామన్నపేట, ఏప్రిల్ 14(వార్త వేదిక సూర్య):**
మండల పరిధిలోని అధికారికంగా తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్, డిప్యూటీ తహశీల్దార్, ఎంపీవో, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు, సూపరిండెంట్ లు, ఏపివో, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ లు, కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**